## మున్నేరు ముంపు బాధితులకు ఎంపీ వద్దిరాజు చేయూత




# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

బుధవారం 04 సెప్టెంబర్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## యుద్ధ ప్రాతిపదికన
# పునరుద్ధరణ పనులు

- ముందస్తు చర్యల వల్ల మూడు వేల మందిని రక్షించాం
- రాష్ట్ర వ్యాప్తంగా 133 పునరావాస కేంద్రాలు
- వరద ప్రాంతాలల్లో ఆహారం, త్రాగునీరుకు ఏలోటు రావద్దు
- రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

వనం నాగయ్య, కెరటం న్యూస్

కష్ట కాలంలో ఉన్న ప్రజలను కాపాడుకునేందుకు వరద ప్రభావిత ప్రాంతాలల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు మిగతా 2లో..



## సంతోష్ రెడ్డిని పరామర్శించిన ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి హరీష్ రావు

3



3

## మధిరలో మద్యం మత్తులో యువకులు వీరంగం

- బ్లేడుతో చేతులు మెడ కోసుకుంటూ ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేసిన యువకుడు

3



# కాంగ్రెస్ తప్పును కప్పిపుచ్చుకునేందుకే మా పై దాడి

- మీ పిట్ట బెదిరింపులకు భయపడం బిడ్డ..! ఖబడ్దార్!
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు...

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :

ఖమ్మం వరద ముంపు ప్రాంతాల్లో అందుకునేం దుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి వైఫల్యం చెందిందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆరోపించారు. మంగళవారం ఖమ్మం నగరంలో మున్నేరు పరివాహక మిగతా 2లో..



# యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు

(మొదటి పేజీ తరువాయి..)

చేపట్టాలని రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వర్షాలు, వరదలు సహాయక చర్యలపై ఒకవైపు తన నియోజక వర్గం పాలేరులో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బాధితులకు భరోసా కల్పిస్తూనే మరోవైపు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితులను మంగళవారం ఆయా జిల్లా కలెక్టర్లతో టెలిఫోన్ లో సమీక్షించారు. పాలేరు నియోజక వర్గంలోని ఖమ్మం రూరల్, తిరుమలయపాలెం మండలాలల్లో పర్యటించారు. గంట గంటకు హైదరాబాద్ లోని విపత్తుల నిర్వహణ విభాగం అధికారులతో మాట్లాడుతూ అప్రమత్తం చేస్తూ వారికి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీచేస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలల్లో నెలకొన్న పరిస్థితులకు అనుగుణంగా సహాయక చర్యలు కొనసాగించాలని మంత్రి గారు అధికారులను ఆదేశించారు. విపత్తుల నిర్వహణ విభాగంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు వస్తున్న ఫిర్యాదులు తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగితెలుసుకున్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని పూర్తి వివరాలను జిల్లాల నుంచి తెప్పించుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో 117 గ్రామాలలో 67 వేల మంది భారీ వర్షాలు, వరదల వల్ల ప్రభావితమయ్యారని, ఇందులో ఒక ఖమ్మం జిల్లాలోనే 49 వేల మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 133 పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసి 10,538 మందిని తరలించడం జరిగిందని తెలిపారు. తమ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలవల్ల 3039 మందిని రక్షించుకోగలిగామని తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఇప్పటి వరకు 44 ఇండ్లు పూర్తిగా దెబ్బతినగా 600 ఇండ్లవరకు పాక్షికంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అయితే ఇండ్లు పూర్తిగా కోల్పోయిన వారికి కొత్తగా మంజూరుచేయాలని, పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు మరమ్మతులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 51 బ్రిడ్జిలు, 249 కల్వర్ట్స్, 166 ట్యాంక్ లు దెబ్బతిన్నాయని, 13,342 జీవాలు మృతి చెందాయని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాలల్లో ఆహారం త్రాగునీరుకు ఏలోటు లేకుండా అందించాలని ఆదేశించారు. వరద భాదితులు ఎదురు చూడవలసిన పరిస్థితులు కల్పించకుండా సమహాయానికి ఆహారాన్ని అందించాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో అసలైన సవాలు ఇప్పుడు ఎదురవుతుందని మానవీయ కోణంలో సహాయ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా వృద్దులు, గర్భిణీలు, పసిపిల్లలు, దివ్యాంగుల విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మరికొన్ని రోజులు ఇదేవిధంగా అప్రమత్తంగా ఉండాలని, నష్ట పోయిన వారందరిని ఆదుకొంటూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. ప్రతీ ఒక్కరూ మళ్లీ సాధారణ జీవితం గడిపేలా చరవేగంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు తగ్గడంతో వరదలు తగ్గుముఖం పట్టి బురదమయమైన ప్రాంతాలల్లో అంటువ్యాదులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.

## కాంగ్రెస్ తప్పును కప్పిపుచ్చుకునేందుకే మా పై దాడి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రాంతాలను సందర్శించి తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తో కలిసి మాట్లాడారు.... ఖమ్మం నగరంలో మున్నేరు వరద ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం వహించినట్లు కనిపిస్తుందన్నారు. వాతావరణ శాఖ అధికారులు గత మూడు రోజుల నుంచి హెచ్చరిస్తున్న జిల్లాలో ఉన్న మంత్రులు ఏం చేశారని ప్రశ్నించారు. వరద వచ్చి మూడు రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు సరైన చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ పని తీరు కు ఇదే నిదర్శనమన్నారు. ఖమ్మం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి సమీక్ష సమావేశంలో నష్టాలను అంచనా వేయకుండా ఉపన్యాసాలు ఇచ్చి వెళ్లారని ఆరోపించారు. మున్నేరు ప్రాంతంలో చూసే ఏడుపు వచ్చే సంఘటనలు కనిపిస్తున్నాయని, ఇప్పటి వరకు ఎలాంటి సహాయక చర్యలు చేపట్టలేదన్నారు. మంచినీటి, కరెంట్, శానిటేషన్ వ్యవస్థ లేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని మాకు



చెప్పడం జరిగిందన్నారు. మున్నేరు ముంపు ప్రాంతాలకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చి తక్షణమే రూ 10 వేల రూపాయలు ప్రకటించడం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రతి ఇంట్లో రూ. 2 నుంచి రూ. 5 లక్షల వరకు నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు. మూడు రోజుల గడుస్తున్న పూర్తి స్థాయిలో కరెంట్ వ్యవస్థను పునరుద్ధరించలేదని ఆరోపించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే రేవంత్ రెడ్డి, సీతక్క వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాలని చెప్పారని, ఇప్పుడు మేము అదే చెప్తున్నాం.. మీరు చెప్పిన రూ.25 లక్షలు ఇప్పుడు చనిపోయిన వారి కుటుంబాలకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 30 మంది చనిపోతే, రాష్ట్ర ప్రభుత్వం 16 మంది చనిపోయారని నివేదిక విడుదల చేయడం సిగ్గు చేటన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీకి 8, బీజేపీకి 8 సీట్లు ఇచ్చిన వారు వరద ముంపు బాధితులకు ఇచ్చింది గుండు సున్నా అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున విపత్తులు సంభవించినప్పుడు ఎందుకు బీజేపీ ఎంపీ మౌనం వహిస్తున్నారో ప్రజలకు చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్ష పార్టీలను ఢిల్లీకు తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. చనిపోయిన కుటుంబాలకు రూ. 25 లక్షలు, మున్నేరు ముంపు బాధితులకు రూ. లక్షలు నష్టపరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రాంతాల్లో తక్షణమే చర్యలు తీసుకొని ప్రజలను సురక్షితంగా వారి వారి ఇళ్లల్లోకి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, వివేకానంద గౌడ్, పాడి కౌశిక్ రెడ్డి,లింగాల కమల్ రాజు,కొందబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదానం ద్వారా ప్రభుత్వ వైఎల్యాలను ఎండగట్టిన టీఆర్ఎస్ నాయకులు



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఖమ్మం నుండి బోనకల్లు రోడ్డులో నాగులవంచ శివాలయం క్రాస్ రోడ్డు సమీపంలో కొట్టుకుపోయిన తాత్కాలిక కాజ్ - వే ని నాగులవంచ బీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో శ్రమదానం ద్వారా పునర్ధరించారు. గత రెండు రోజులుగా వాహన రాకపోకలు స్తంభించి పోవడంతో అత్యవసర రోగులు ఇబ్బందులకు గురవుతున్నారు. కాజ్ -వే గుంటలు ఆర్ అండ్ బి అధికారులు పూడ్చకుండా ఉండటంతో టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శ్రమదానం ద్వారా గుంతలు పూడ్చి ప్రభుత్వ వైఫల్యాలని ఎండగట్టారు. ధీంతో నాగులవంచ నుండి బోనకల్ వాహన రాకపోకలు ప్రారంభం అయ్యాయి. ఇకనైనా ఆర్ అండ్ బి అధికారులు నత్తనడకలో నడుస్తున్న బ్రిడ్జి నిర్మణపు పనులు యుద్ధ ప్రతిపాదికపై పనులు చేపట్టి నాగులవంచ నుండి బోనకల్లు వాహనదారులు ఇబ్బందులు పూర్తిగా తొలగించాలని టీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిలువేరు సైదులు, రైతు నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ, సామినేని బాబురావు, అంబటి లచ్చయ్య, కొల్లి బాబు, అంబటి సైదేశ్వర రావు, తాత శ్రీను, అంబటి వెంకటి, తోటకూరి చిన్న, ముప్పిడి వెంకన్న, వంకాయలపాటి శివ, తోటకూరి చిన్న, కందిమల్ల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా పల్లా కిరణ్





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న పంపింగ్ వెల్ రోడ్, రామన్న పేట, జలగం నగర్, ధంసలాపురం, అగ్రహారం కాలనీ మరియు పద్మావతి నగర్, మోతి నగర్, బొక్కల గడ్డ, వెంకటేశ్వర నగర్ ప్రాంతాలలో నివసించే ప్రజలు వరదల్లో చిక్కుకొని పలు కష్టాలతో ఇబ్బంది పడుతున్న వారికి తమ వంతు సహాయంగా పల్లా కిరణ్ కుమార్ అద్వర్యంలో ఆహార పొట్లాలు, నీళ్ల బాటిళ్లు మరియు బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి చేశారు. ధైర్యం కోల్పోయిన వారికి మనోధైర్యాన్ని నింపి ఆసరాగా ఉంటానన్నారు.

## రైస్ మిల్లులు అసోసియేషన్

## వరదబాధితులకు రూ.5 లక్షల సాయం



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్: జిల్లాలో భారీ వర్షాలు, వరదలతో నిరాశ్రయులైన కుటుంబాలను ఆదుకోవాలని మంత్రి, కలెక్టర్ (సివిల్ సప్లైస్) ల సూచన మేరకు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మ రాజేశ్వర రావు జవ్వాజి నగేష్ లు రూ. 5 లక్షల విలువ చేసే 100 క్వింటాళ్ల సాంబమసూరి బియ్యాన్ని 1500 సంచులలో వరద బాధితుల కుటుంబాలకు పంపిణీ చేయుటకు కలెక్టరేట్ లో మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ట్రెజరర్ చలువాది నగేష్, బొమ్మ మధు, అర్జున్ రావు, అచ్యుత్ రావు, గణపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా అధ్యక్ష కార్యదర్శులుగా పూనెం కనకదుర్గ, మిడియం జయ




కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం( ఐద్వా ) దుమ్ముగూడెం మండల అధ్యక్ష కార్యదర్శులుగా పూనెం కనకదుర్గ, మిడియం జయ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం దుమ్ముగూడెం మండల మహాసభ ములకపాడులో జరిగిన సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకోగా పూనెం కనకదుర్గ మిడియం జయ లను దుమ్ముగూడెం మండల నూతన అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకోగా వీరితోపాటు 18 మంది మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకొన్నారు. మండల కమిటీ సభ్యులుగా కొమరం భద్రమ్మ, మడివి విజయలక్ష్మి, మడకం లక్ష్మి, శ్వేత, దేవి, పార్వతి, సుశీల, సోయం నాగమణి, గీతాలపాక అలివేలి, కొండమ్మ, సావిత్రి, శోభారాణి, సీతమ్మ, కాంతమ్మ, మడకం విజయలక్ష్మి,,కె. నాగమణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఐద్వా దుమ్ముగూడెం మండల అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకోబడిన పూనెం కనకదుర్గ, మిడియం జయ లు మాట్లాడుతూ దేశంలో నానాటికి అత్యాచారాలు, హత్యలు దాడులు జరుగుతున్నాయని వీటిని అరికట్టేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఎన్నికలలో మహిళలకు ఇచ్చిన హామీల అమలు కోసం మహిళలను చైతన్యపరిచి పాలకులపై ఒత్తిడి తెచ్చి వాటిని అమలయ్యేలా కృషి చేస్తామని తెలిపారు.

# మున్నేరు ముంపు బాధితులకు ఎంపీ వద్దిరాజు చేయూత





వనం నాగయ్య, కెరటం న్యూస్ : ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఎల్లప్పుడూ ముందుండే బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా మున్నేరు ఉగ్రరూపం దాల్చడంతో ఇండ్లలోకి వరద పోటెత్తి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న ఎంపీ రవిచంద్ర ఢిల్లీ నుంచి సోమవారం ఉదయం హుటాహుటిన ఖమ్మం చేరుకున్న విషయం తెలిసిందే. ఎంపీ వద్దిరాజు వెంటనే రంగంలోకి దిగి వరద ముంపునకు గురైన ప్రాంతాలను సందర్శించి బాధితులను పరామర్శించారు, పుట్టెడు దుఃఖంతో ఉన్న వారిని ఓదార్చారు,తానున్నానని భరోసానిచ్చారు. సోమవారం సాయంత్రం ఆయన బాధితుల ఇండ్లకు బీఆర్ఎస్ శ్రేణుల ద్వారా నిత్యావసరాలను అందించారు. ఇందుకు కొనసాగింపుగా ఎంపీ రవిచంద్ర మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున నిత్యావసరాలను మున్నేరు ముంపునకు గురైన ఖమ్మం, పాలేరు అసెంబ్లీ



నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాలకు పంపించారు. ఎంపీ వద్దిరాజు మంగళవారం ఉదయం ఖమ్మం బురహాన్ పురంలోని తన నివాసం వద్ద నిత్యావసరాల సంచులతో నిండిన వాహనాలను ఎమ్మెల్సీ రవీందర్ రావు, మాజీ జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు శీలంశెట్టి వీరభద్రం, బెల్లం వేణు, తోట వీరభద్రం, గుండ్లపల్లి శేషగిరిరావు తదితర ప్రముఖులు,తన అభిమాన గణంతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఆ తర్వాత కొద్దిసేపటికి నిత్యావసర సరుకులతో కూడిన వాహనాలు కాల్వొడ్డు, బొక్కలగడ్డ, గణేష్ నగర్,వెంకటేశ్వర నగర్,సారథి నగర్, రాజీవ్ గృహకల్ప, వికలాంగుల కాలనీ తదితర చోట్లకు చేరుకున్నాయి.

# సంతోష్ రెడ్డిని పరామర్శించిన ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి హరీష్ రావు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ : కాంగ్రెస్ గుండాల దాడిలో తీవ్రంగా గాయపడిన సురారం సంతోష్ రెడ్డిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావుతో కలసి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర పరామర్శించారు. వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన బాధితులను పరామర్శించేందుకు ఎమ్మెల్యే హరీష్ రావు వెంట హైదరాబాద్ నుంచి బీఆర్ఎస్ నాయకుడు సంతోష్ రెడ్డి ఖమ్మం



వచ్చారు. ఖమ్మం నగరంలోని బొక్కలగడ్డ వద్ద వరద బాధితులను పరామర్శిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ గుండాలు రాళ్లతో దాడికి దిగడంతో సంతోష్ కిందపడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. హరీష్ రావు వెంటనే ఆయన్ను మమత ఆస్పత్రిలో చేర్పించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంతోష్ రెడ్డిని హరీష్ రావుతో కలసి ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి జగదీష్ రెడ్డిలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీష్ రావు వెంట ఎమ్మెల్సీలు రవీందర్ రావు,శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు కే.పీ.వివేకానంద, పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య ,బానోతు మదన్ లాల్, భూపాల్ రెడ్డి,జెడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్,గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగల రాజేందర్ తదితర ప్రముఖులు ఉన్నారు. సంతోష్ రెడ్డికి మరింత మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్ తరలించే ఏర్పాట్లు చేయాల్సిందిగా హరీష్ రావు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ రవిచంద్రలను కోరారు.

# సహాయం చేయడానికి వస్తే.. దాడులు చేస్తారా..?

- అండగా ఉండాల్సిన ప్రభుత్వం చేతులెత్తేసింది
- మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ వాహనాలపై దాడి కాంగ్రెస్ అసహనానికి నిదర్శనం
- టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి
- ఖమ్మంలో కాంగ్రెస్ గుండాల దాడి పై తీవ్ర ఆగ్రహం





కొత్తగూడెం కెరటం న్యూస్ ప్రతినిధి:కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైన ప్రతిసారి దాడులు చేయించి రేవంత్ ఆ సమస్యలను పక్కదారి పట్టిస్తున్నాడని, సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై దాడి మొదలుకొని.. నేడు ఖమ్మంలో జరిగిన దాడి వరకు.. ప్రతి దాడి వెనుక రేవంత్ ప్రభుత్వ వైఫల్యం ఉందని, చిల్లర పనులు మానుకోకుంటే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి విమర్శించారు. ఖమ్మంలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా మున్నేరు వరద కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధితులను పరామర్శించి వారికి బాసటగా నిలిచి వారి కన్నీరు తుడిచేందుకు వచ్చిన మాజీ మంత్రులు హరీష్ రావు, పువ్వాడ అజయ్, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్ రెడ్డి వాహనాలపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో వరద బాధితుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని సహాయము అందని ప్రజలకు ధైర్యం చెప్పడానికి వచ్చిన బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గుండాలు దాడిచేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ప్రజలకు సాయం చేయడం చేతగాక, సాయం చేస్తున్న వాళ్లను చూసి ఓర్వలేకే ఈ దాడికి తెగబడ్డారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను నిర్లక్ష్యం చేస్తే వారికి అండగా ఉండటమే తప్పా? అని ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేయటం చేతకాదు కాని సేవ చేసే వాళ్లపై మాత్రం దాడి చేయటం సిగ్గు చేటన్నారు. ఈ దాడికి ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఎన్ని దాడులు చేసిన సరే, ప్రజల వద్ద బీఆర్ఎస్ శ్రేణులను వెళ్లకుండా ఆపలేరన్నారు. కాంగ్రెస్ చేతగాని, దద్దమ్మ పాలనను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఇటువంటి మూరు?లు ప్రజాపాలన అని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని, ఇటువంటి దాడులను మేధావులు, విద్యార్థులు, ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు ప్రతీ ఒక్కరూ ఖండించాలని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కోరారు.

## ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే టెండర్ల ప్రక్రియను రద్దు చేయాలి: సిఐటియు

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :** రాష్ట్రంలో సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు అమలవుతున్న నాలుగు రకాల సంక్షేమ పథకాల అమలు బాధ్యతలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే టెండర్లను రద్దు చేయాలని సంక్షేమ బోర్డు ద్వారానే కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన టెండర్ ప్రక్రియను వ్యతిరేకిస్తూ దుమ్ముగూడెం మండల భవన నిర్మాణ కార్మికులు మంగళవారం తాసిల్దార్ కార్యాలయం నందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని దుమ్ముగూడెం తహసిల్దార్ అశోక్ కి అందజేసారు. అనంతరం ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి జి. పద్మ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు తెచ్చిందని 1996 నిర్మాణ రంగా కార్మికుల చట్టానికి సవరణలు చేసి బలహీనపరుస్తుందని 1996 కేంద్ర చట్టం ద్వారా ఏర్పడిన రాష్ట్రాల సంక్షేమ బోర్డులను నీరుగాస్తుందని ఆరోపించారు.




సంక్షేమ బోర్డు అడ్వైజర్ కమిటీలు నియమించకుండా కార్మికులు, కార్మిక సంఘాల భాగస్వామ్య లేకుండా ఇష్టానుసారంగా ప్రభుత్వం బోర్డులోని నిధులను ఖర్చుచేస్తుందని, బిజెపి తెచ్చిన లేబర్ కోడ్ ల అమలులో భాగంగానే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే చర్యలు జరుగుతున్నాయని అన్నారు. సంక్షేమ పథకాల అమలు ఇన్సూరెన్స్ కంపెనీల చేతికి వెళితే చిన్న చిన్న కారణాలతో క్లెయిమ్స్ తిరస్కరించి అడ్డగోలు షరతులు పెట్టి కార్మికులకు సంక్షేమ పథకాలు దక్కకుండా పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, ప్రభుత్వం వాడుకున్న 1350 కోట్లు సంక్షేమ బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల యూనియన్ మండల కార్యదర్శి సుధాకర్, నారాయణ మేస్త్రి, రాంబాబు మేస్త్రి, ముత్యాలరావు మట్టా అర్జున్ జెట్టి అశోక్ నరేష్ నాగిరెడ్డి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## రామారావు పేట నందులచెలక గ్రామాలలో వైద్య శిబిరం.ఏర్పాటు.



కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం : ఈ వర్షాకాలం సీజన్లో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండగా గ్రామాలలో జ్వరాలు సీజనల్ వ్యాధులు ప్రబలుతుండగా వాటిని అరికట్టేందుకు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలో వైద్య అధికారులు విస్తృతంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. అందులో భాగంగానే నర్సాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రామారావు నందుల చలక గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జ్వర పీడితులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం ఇంటింటి సర్వే నిర్వహించడంతోపాటు పాటు డ్రై డే కార్యక్రమం ద్వారా దోమల లార్వా ఉన్న నీటి నిలువలను గుర్తించి తొలగించడంతో పాటు దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ వారి సహకారంతో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ .వైద్య శిబిరంలో నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిడాక్టర్ సుభాష్, సూపర్వైజర్ జి. వెంకటేశ్వర్లు ఏఎన్ఎం లు,విజయ, లక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదివాసిల నివాస గృహాలు తొలగించాల అనడం అన్యాయం

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :** చిన్న బండి రేవు గ్రామపంచాయతీ గడ్డురు గట్ట గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజనులు సమీప గుట్ట వద్ద గత అనేక సంవత్సరాల క్రితం ఇల్లు నిర్మించుకొని జీవిస్తుండగా ఆ నివాస గృహాలను తొలగించాలని అటవీ శాఖ అధికారులు అనడం అన్యాయమని పర్ణశాల మాజీ ఎంపిటిసి తెల్లం భీమరాజు అన్నారు. మంగళవారం గడ్డురుగట్ట గ్రామాన్ని ఆయన సందర్శించారు ఈ సందర్భంగా ఆ గ్రామ ఆదివాసి గిరిజనులు ఆయనతో మాట్లాడుతూ ఇటీవల కొద్ది రోజుల క్రితం అడవి శాఖ అధికారులు తమ గ్రామానికి వచ్చి తాము 25 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసుకున్న మా నివాస గృహాలను తొలగించాలని బెదిరించారని అదేవిధంగా పామె సాగు చేసుకుంటున్న పత్తి పంట వేసుకున్న భూములలో మొక్కలు నాటుతున్నారని గుట్ట చుట్టూ కందకాలు తవ్వుతామని బెదిరిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి ఆదివాసీలను అటవీశాఖ అధికారులు తొలగించే ప్రయత్నం చేయడం దారుణమని ఆ ప్రయత్నాన్ని మానుకోవాలని అదేవిధంగా భూములలో దౌర్జన్యంగా మొక్కలు నాటడం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. అటవీ శాఖకు సంబంధించిన వారిని అటవీ శాఖ అధికారులు చెబుతున్నప్పటికీ గ్రామస్తుల వద్ద రెవెన్యూ భూములను చెప్పడానికి అనేక ఆధారాలు ఉన్నాయని గుట్ట సమీపంలో సర్వేరాలు కూడా పాతి ఉన్నాయని వీటి ఆధారంగా గ్రామస్తులు ఆ ప్రాంతంలో ఇల్లు నిర్మించుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారని అన్నారు. అటవీ శాఖ అధికారులు ఈ భూములపై పూర్తి విషయాలు తెలుసుకోకుండా ఆదివాసులపై దౌర్జన్యాలకు దిగడం సబబు కాదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట గ్రామస్తులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫార్సుతో మంజూరైన చెక్కులను మధిర, చిలుకూరు, వంగవీడు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు,అద్దంకి రవికుమార్, షేక్ జహంగీర్,షేక్ బాజీ, ఐలూరి సత్యనారాయణ రెడ్డి,మాగం ప్రసాద్, రామారావు,మోదుగు బాబు,మైలవరపు చక్రి, అక్కినపల్లి నాగేశ్వరరావు, గుండె మెడ బాలాజీ, మొదలగువారు పాల్గొన్నారు.

## మధిర లో వరదల తాకిడికి తడిచిన శివాలయం హుండీలో భక్తుల కానుకలు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** గత మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు శ్రీ మృత్యుంజయ స్వామి వారి దేవాలయం లోపలకు వరద నీరు రావడంతో ఆలయంలో ఉన్న హుండీ నీరుతో నిండిపోవడంతో భక్తులు సమర్పించిన కానుకలు బాగా తడిచిపోగా తడిచి ఉన్న డబ్బులను చినిగి పోకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి జగన్మోహన్రావు సమక్షంలో డ్రై చేయటానికి భక్తులు మక్కెన నాగేశ్వరరావు హీటర్,గ్యాస్ స్టవ్ ద్వారా హుండీ లోని డబ్బులను డ్రై చేసి వాటిని లెక్కించారు. అనంతరం ఆలయ అధికారులు మాట్లాడుతూ సుమారు ఐదు నెలల నుండి భక్తుల ద్వారా వచ్చిన కానుకలను లెక్కించగా 1,11,905 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో శివ భక్తులు మక్కిన నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తోపాటు మధిర శ్రీ సాయిరాం సేవా సమితి వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పర్యవేక్షకులు, అర్చకులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షం వరదల వలన సంభవించిన నష్ట నివారణకుతక్షణమే చర్యలు చేపట్టాలని గార్ల తహసిల్దార్‌కు వ్యవసాయ అధికారికి అఖిల భారత రైతు సంఘం వినతి పత్రం..

- **జి సక్రు అఖిల భారత రైతుల సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి...**

73



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన ఊర్లు ఏర్లు అన్ని ఏకమై ఈ మండలంలో అనేక గ్రామాలు జలదిగ్భంధానికి గురయ్యాయని అఖిల భారత రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిజి సక్రు అన్నారు మంగళవారం గార్ల మండలంలోని పలు గ్రామాలను సందర్శించి పంటలను పరిశీలించి అనంతరం గార్ల మండల తహసిల్దార్ కి వ్యవసాయ అధికారికి వినతి పత్రం సమర్పించారు అనంతరం జి. సక్రు మాట్లాడుతూ ముఖ్యంగా గార్ల మండలానికి సంబంధించి గార్ల నుండి రాంపురం చెక్ డ్యాం మూలంగా రాంపురం మద్ది వంచ ఆ పంచాయతీలోని అనేక గ్రామాలు రాకపోకలు లేక ఇబ్బందులు పడుతున్నారని రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయిందని ఆ ప్రాంత ప్రజలు ప్రయాణికులు నానా అవస్తులు పడుతున్నారని ఈ చెక్ డ్యాం నిర్మాణాన్ని చేపట్టవలసి ఉన్నదని ఈ వర్షాల కారణంగా ముఖ్యంగా శేరిపురం బాలాజీ తండా గ్రామాలలో ఇంకా అనేక గ్రామాలలో జ్వరాలతో నొప్పులతో బాధలు పడుతున్నారని తక్షణం వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు ఈ వర్షం బీభత్సం వలన వ్యవసాయ రంగం కుదేలైంది ముఖ్యంగా గార్ల మండలంలో పత్తి వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి ముఖ్యంగా కొన్ని గ్రామాలలో చెరువు కట్టలు కూడా తెగి ఉన్నాయి అనేక గ్రామాలలో కరెంటు స్తంభాలు కూలిపోయి గ్రామాలలో కరెంటు లేక చీకటిలో ఉంటున్నారు గార్ల నుండి సత్యనారాయణపురం పోవు ఆర్ అండ్ బి రోడ్డు పై కరెంటు స్తంభాలు కూలిపోయి తీగలు వేలాడుతున్నాయి ప్రమాదకరంగా ఉంది. ఈ వర్షం కారణంగా వేలాది ఎకరాల్లో పొలాల్లో ఇసుక వేటలు పెట్టి సేద్యానికి పనికి రాకుండా పోయాయి మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని ప్రకృతి విపత్తుగా పరిగణించి యుద్ధ ప్రాదికపై సహాయక చర్యలు చేపట్టాలని కోరుతున్నమని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు సూత్రపు మనోహర్ మట్టపల్లి వీరభద్రం వాంకుడోత్ సక్రు మాలోత్ మానియా పివైఎల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ గణేష్ మంగయ్య నాని బాబు సర్వయ్య చిన్న వీరన్న హనుమంతు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మధిరలో మద్యం మత్తులో యువకులు వీరంగం

**బ్లేడుతో చేతులు మెడ కోసుకుంటూ ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేసిన యువకుడు**



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణంలోని ఆర్ వి కాంప్లెక్స్ ఏరియాలో (వైన్ షాప్ పరిసర ప్రాంతాలలో) మంగళవారం సాయంత్రం ఇద్దరు యువకులు ప్రజలను వాహనదారులను భయ భ్రాంతులకు గురి చేసిన సంఘటన చోటుచేసుకుంది.

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శివాలయం ఏరియాకు చెందిన ఒక యువకుడు మధిర పట్టణంలోని ఎన్టీవోస్ కాలనీ చెందిన ఒక యువకుడు వీరిద్దరూ ఆర్ఓబి (బ్రిడ్జి మెట్ల పైన గొడవ పడుతూ బ్లేడ్ తో చేతులు మెడ కోసుకుంటూ వీరంగం చేశారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా ఇద్దరని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా ఆటో రిక్షా యజమానులు పోలీసు వారికి వైన్ షాపు బయట రోడ్డుపైన మద్యం సేవిస్తూ ప్రతిరోజు మందుబాబులు గొడవలు పడుతున్నారు అని వారి వలన ప్రయాణికులు అటువైపు నడవడానికి ఇబ్బందికరంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని ఆటో యజమానులు వేడుకుంటున్నారు.

# రాంపురం పాకాల ఏటిపై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఎం అందోళన..

- జిల్లాలో పర్యటిస్తున్న సియం రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేయాలి...




కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి : గార్ల మండలంలో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పాకాల చెక్ డ్యాం పొంగిపొర్లుతున్న తరుణంలో రాంపురం, మద్దివంచ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని చెక్ డ్యాం వరదలో మంగళవారం సిపిఎం అధ్వర్యంలో అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా తక్కువ ఎత్తులో ఉన్న చెక్ డ్యాం పై వరదనీరు అధికంగా ప్రవహిస్తుండడం తో సుమారుగా 10కి పైగా గ్రామాల ప్రజలు రహదారి లేక డోర్నకల్, బయ్యారం ప్రాంతాల మీదగా వ్యయ ప్రయాసలకు కూడి రాకపోకలు సాగిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. అనేక మంది వరదనీటి లో పడి చనిపోయిన ఘటనలు ఉన్నాయని, పలువురు స్థానికుల చే రక్షింపబడ్డారని చెప్పారు. వర్షాలకు ముంపునకు గురైన ప్రాంతాలను పర్యటించేందుకు మానుకోట జిల్లా కు వచ్చిన సియం రేవంత్ రెడ్డి యుద్ధ ప్రాతిపాదికన చెక్ డ్యాం పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం కు నిధులు మంజూరు చేసేలా స్దానిక మంత్రులు, ఎమ్మెల్యే లు,ఎమ్మెల్సీ, అధికార పార్టీకి చెందిన నాయకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ అందోళన లో సిపిఎం నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు, ఎ.వీరాస్వామి, ఎ.రామకృష్ణ, కె.రామకృష్ణ, కె.మహేశ్వ రావు, జి.వీరభద్రం, యం.అశోక్, టి.నాగేశ్వరరావు,బిక్షం, కోటయ్య, రాంబాబు తదితరులు ఉన్నారు.

# సాయి సాగర్ వాసులకు వరద కష్టాలు



- మున్సిపల్ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణంలోని సాయి సాగర్ వాసులకు వరద కష్టాలతో కాలనీవాసులు ఇబ్బందులకు గురవుతున్న అధికారులు కానీ నాయకులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన చెందుతున్నారు.మురుకునీటి కూపంలోనే సావాసం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాయకులు గానీ మున్సిపల్ అధికారులు గానీ సాయి సాగర్ వైపు తొంగి చూడటం లేదని ఆరోపణ చేస్తున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు పట్టించుకోని సాయి సాగర్ లో ఉన్న వరదనీటి ఇబ్బందులను డ్రైనేజీ మరియు రోడ్లను సరి చేయవలసిందిగా కోరుతున్నారు.

# రాంపురం హైలెవల్ బ్రిడ్జి నిర్మానానికి నిధులు మంజూరుకు కృషి చేయాలని వేం నరేంద్ర రెడ్డిని కోరిన గార్ల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్...



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల రాంపురం పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మానానికి నిధులు మంజూరు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరెంద్ర రెడ్డిని గార్ల మండల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కోరారు మంగళవారం కారెపల్లి మండలం గంగారం తండాకు చెందిన యువ శాస్త్రవేత్త నునావత్ అశ్విని మరియు తండ్రి నునావత్ మోతిలాల్ అకాలవర్షం లో కారు ఆకేరు వాగులో పడి మరణించడంతో కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరెంద్ర రెడ్డిని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో గార్ల మండల పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కలసి గార్ల రాంపురం మద్యలో ఉన్నా పాకాల ఏటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా స్పందించిన వేం నరెంద్ర రెడ్డి సీఎం రేవంత్ రెడ్డితో సంప్రదించి త్వరలోనే బ్రిడ్జి నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు దుర్గాప్రసాద్ తెలిపారు.వే నరెంద్ర రెడ్డిని కలసిన వారిలో ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు మన్నెపల్లి సైదయ్య, వెంకయ్య, లింగాల నాగేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్ పసుపులేటి వెంకటేశ్వర్లు, ప్రసాద్,కొల్లి వెంకటేశ్వర్లు, యండి మోహిన్, లెనిన్ ,భూక్య అశోక్, నాగార్జున్, తదితరులు తదితరులు ఉన్నారు...

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..




- రైతు సంఘం మండల అధ్యక్షుడు రాగం రమేశ్..

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :**గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఐ రైతు సంఘ మండల అద్యక్షుడు రాగం రమేష్ డిమాండ్ చేశారు . మండల పరిధిలోని మద్దివంఛ గ్రామంలో భారీ వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను మంగళవారం సిపిఐ అనుబంధ రైతు సంఘం నాయకులు సందర్శి%శీ%చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాగర్ ఎడమ కాల్వ కింద పంట సాగు చేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మండలం లో వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను స్థానిక అధి కారులు సందర్శించి నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంగం మండల నాయకులు దు పాటి జనార్దన్,రాగం సత్యనారాయణ, కట్టే బోయిన పిచ్చయ్య, పొన్నం వెంకన్న, సక, ఛెవుకాళ్ళ భిక్షం, తదితరులు పాల్గొన్నారు.